# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 197 శుక్రవారం 27- 03 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349




# మార్కాపురం బస్సు ప్రమాదం

ప్రకాశం జిల్లా, మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్): మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ఘోర బస్సు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో 14 మంది సజీవ దహనమయ్యారు. అలాగే ఈ దుర్ఘటనలో మరో 25 మంది తీవ్రంగా గాయపడగా.. వారందరినీ వివిధ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ బస్సు ప్రమాదంలో పలువురిని బాలరాజు అనే వ్యక్తి రక్షించాడు. బస్సు అద్దాలు పగలగొట్టి పలువురు తోటి ప్రయాణికులను బాలరాజు రక్షించాడు. ఈ క్రమంలో అతడికి కూడా గాయలయ్యాయి. ప్రస్తుతం బాలరాజు మార్కాపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని సమాచారం. బాలరాజు కనిగిరి నియోజకవర్గంలోని హనుమంతుని పాడు మండలం తక్కెళ్లపాడు గ్రామనికి చెందిన వ్యక్తి అని తెలుస్తోంది.

అతడు బస్సు అద్దాలు బ్రేక్ చేయకపోయి ఉంటే మరికొందరు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయే వారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గాఢ నిద్రలో ఉండగా పెద్ద శబ్దం రావడం, క్షణాల్లో మంటలు, దట్టమైన పొగ బస్సును చుట్టుముట్టాయని బాధితులు చెబుతున్నారు. ఈ క్రమంలో కొందరు బస్సు అద్దాలు పగలకొట్టి బయటకు దూకేశారు. అలానే బాలరాజు అనే ప్రయాణికుడు మరోవైపు బస్సు అద్దాలను పగలగొట్టి.. కొందరి ప్రయాణికులను బయటకు పంపాడు. మార్కాపురం బస్సు ప్రమాద ఘటన అనేక కుటుంబాల్లో విషాదం నింపింది. ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.



## తల వంచిన ట్రంప్!

న్యూఢిల్లీ, మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతున్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమ కూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేశా రు. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. దీనికి కారణాలేమిటి?

లక్ష్యం లేకపోవటం: ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్‌లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని

2 లో



## ఆస్పత్రిలో సోనియా గాంధీ..

న్యూఢిల్లీ, మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. మార్చి 24వ తేదీ రాత్రి 10.22 గంటల ప్రాంతంలో జ్వరం కారణంగా ఆమె న్యూఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరారు. ప్రత్యేక వైద్యుల బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోనియా ఆరోగ్యానికి సంబంధించి గంగారాం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ విజయ్ స్వరూప్ గురువారం హెల్త్ బులిటిన్ విడుదల చేశారు. సోనియా ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉ ందని తెలిపారు.చికిత్సకు సోనియా ఆరోగ్యం సహకరిస్తోందని వెల్లడించారు. ఆమెకు సీనియర్ డాక్టర్ల బృందం చికిత్స అందిస్తోందని, ఇంకా పర్యవేక్షణ అవసరం ఉందని తెలిపారు. కాగా, డాక్టర్లు సిస్టమేటిక్ ఇన్‌ఫెక్షన్‌ను నయం చేయడానికి సోనియాకు యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మరికొన్ని రోజులు ఆమెను ఆస్పత్రిలోనే ఉంచి చికిత్స అందించే అవకాశం ఉంది.

## మన బిడ్డల భవిష్యత్తు కోసమే పరిశ్రమలు



2 లో



## ప్రయాణికుల సజీవ దహనం.. స్పందించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

అమరావతి, మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్): మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు


ప్రగాఢ సానుభూతి: పవన్ కల్యాణ్

మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల

2 లో

## మార్కాపురం బస్సు ప్రమాద బాధితులకు పరిహారం

అమరావతి, మార్చి 26 క్రైమ్ కౌంటర్ న్యూస్): ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది సర్కార్. క్షతగాత్రులకు అందుతున్న వైద్య



సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ఈరోజు(గురువారం) తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 13 మంది చనిపోగా.. 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## అమరావతికి చట్టబద్ధత..

# క్యాబినెట్ కీలక తీర్మానం




అమరావతి, మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్): రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. సమాచార, పౌర

2 లో

## మార్కాపురం బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రకాశం జిల్లాలోని మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు



కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి

2 లో

# అమరావతికి చట్టబద్ధత.. క్యాబినెట్ కీలక తీర్మానం

సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి క్యాబినెట్ బ్రీఫింగ్‌లో ఈ విషయాలను వెల్లడించారు.

శాశ్వత రాజధానిగా అమరావతి ఏపీ పునర్విభజన చట్టం--2014లోని సెక్షన్-5ను సవరించి, సీఆర్డీఏ పరిధిలోని అమరావతిని రాష్ట్ర రాజధానిగా చేర్చాలని మంత్రివర్గం తీర్మానించింది. భవిష్యత్తులో ఎవరూ రాజకీయ కారణాలతో రాజధానిని మార్చకుండా ఉండేందుకు అసెంబ్లీలో కూడా ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని దెబ్బతీసిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అమరావతిని రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఉద్యోగాల కేటాయింపునకు ఆమోదం ఇక న్యాయ వ్యవస్థ బలోపేతానికి హైకోర్టు సూచనల మేరకు 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1730 ఉద్యోగాల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నియామకాలను జాబ్ క్యాలెండర్‌లో చేర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వడ్డెర సొసైటీలకు 15 శాతం క్వారీ లీజులు కేటాయిస్తూ, సీనరేజీపై 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. కుప్పంలో మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్‌లో సిబ్బంది నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

సింగిల్ టైం సెటిల్‌మెంట్ పట్టణాల్లో పెండింగ్ పన్ను బకాయిల పరిష్కారానికి సింగిల్ టైం సెటిల్‌మెంట్ విధానానికి ఆమోదం తెలిపారు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పునరావాస భూముల విలువ పెంపుతో పాటు, ఎకరాకు పరిహారం రూ. 10 లక్షల నుంచి రూ. 12 లక్షలకు పెంచారు. ఇందుకు రూ. 565 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. అలాగే పోలవరం లిఫ్ట్ స్కీమ్ పనుల కొనసాగింపుకు అనుమతి ఇచ్చిన మంత్రివర్గం, కర్నూలు జిల్లా గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేసింది.

పీఎన్‌జీ కనెక్షన్లు పెంపు పట్టణాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ (గ్రీన్+) కనెక్షన్లను 9 లక్షల వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పీఎన్‌జీ వినియోగదారులకు దీపం పథకం కింద రాయితీలు కొనసాగించనున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న బస్సు ప్రమాదాలపై కూడా క్యాబినెట్ చర్చించి రోడ్ల నాణ్యత, వాహనాల అనుమతులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

అగ్ని ప్రమాదాలపై విచారణ ఇక అమరావతిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపై ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించింది. కొన్ని ఘటనలు ఉద్దేశపూర్వకంగా జరిగి ఉండొచ్చని భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మొత్తానికి, అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు.

## మార్కాపురం బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీ

తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రమాదంపై స్పందిస్తూ, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## మన బిడ్డల భవిష్యత్తు కోసమే పరిశ్రమలు

కుప్పం(చిత్తూరు): 'చంద్రబాబు మీద నమ్మకంతో కుప్పంలో పరిశ్రమలు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. మన బిడ్డల భవిష్యత్తుకు పరిశ్రమలు దోహదపడతాయి. అందుకు అడ్డుపడకండి. స్వర్ణ కుప్పం సాకారానికి సహకరించండి' అని కుప్పం ప్రజలకు నారా భువనేశ్వరి విజ్ఞప్తి చేశారు. తన రెండో రోజు పర్యటనలో బుధవారం ఆమె కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్నారు. విద్యార్థులకు సందేశమిచ్చారు. గుడుపల్లె మండలం కోటమాకనపల్లెలో మహిళలతో ముఖాముఖి సమావేశమయ్యారు.వారి సాదకబాధకాల్లో పాలుపంచుకున్నారు. ఆయా సందర్భాల్లో భువనేశ్వరి మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గానికి ఇప్పటికే రూ. 7,121 కోట్ల విలువైన పెట్టుబడులతో 17 పరిశ్రమలను చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. పరిశ్రమలు కనుక వస్తే, స్థానిక యువతకు పెద్దయెత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రగతికి అడ్డుపడకుండా పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూములిచ్చి సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అలా సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. కుప్పంలో సోలార్ ఎనర్జీ వినియోగం పెంచేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. మరోవైపు ప్రగతి, సంక్షేమంతోపాటు, ఆరోగ్యంపైనా చంద్రబాబు దృష్టి పెట్టారన్నారు. కుప్పంలో సంజీవని హెల్త్ క్లినిక్స్ ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తున్నదన్నారు.

'నేనేం చేయగలనో అదే హామీని ప్రజలకు ఇస్తా'నని చంద్రబాబు ఎప్పుడూ తనతో అంటుంటారని, అందువల్ల ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరతారని ఆయన తరఫున భరోసా ఇచ్చారు. 'ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే గత అయిదేళ్లలో ఏం జరిగిందో మనం చూశాం. ఎంత విధ్వంసం జరిగిందో గమనించాం. మళ్లీ అటువంటి పొరపాటు చేయకండి. మంచి చేసే నాయకుడెవరో ఇప్పటికే తెలిసింది కాబట్టి, వారికే ఈసారి కూడా ఓటేసి గెలిపించండి' అని పిలుపునిచ్చారు. మహిళలు సర్వశక్తిమంతులని, వారిలో నిగూఢమైన శక్తిని వెలికితీస్తే పురుషులకు మించిన విజయాలు సాధించగలరన్నారు.

అందుకు తననే ఉదాహరణగా పేర్కొన్నారు. 'గృహిణిగా ఉన్న నేను, హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా తీసుకున్నాను. జీవితంలో సవాళ్లు వస్తుంటాయి. ఎదుర్కొని నిలబడాలి. విజయంవైపు అదే మార్గం పడుతుంది' అని మహిళల్లో భువనేశ్వరి స్ఫూర్తి నింపారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేశ్‌బాబు, టీటీడీ బోర్డు సభ్యుడు శాంతారాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సజీవ దహనం.. స్పందించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు.

**అత్యంత విషాదకరం: హోం మంత్రి అనిత**

టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారులను మంత్రి అదేశించారు.

ఈ ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఈ సందర్భంగా మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు.

**ఆ వార్తలు కలచివేస్తున్నాయి: మంత్రి రాంప్రసాద్**

ఈ ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం చాలా బాధాకరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిండు ప్రాణాలు కోల్పోవడం చాలా విషాదకరమన్నారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరించాలని వారికి సూచించారు. మృతుల సంఖ్య పెరగ వచ్చంటూ వస్తున్న వార్తలు తనను కలచివేస్తున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

**డ్రైవర్లు ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలి: మంత్రి సవిత**

రాయవరం వద్ద ప్రమాద ఘటనలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాలకు అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు సేకరించి.. వాటిని వారి బంధువులకు తెలియపర్చాలని మార్కాపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలంటూ బస్సు డ్రైవర్లకు స్పష్టం చేశారు. బస్సుల్లో ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చేలా చూడాలని వారిని మంత్రి సవిత కోరారు.

**బాధితులకు సహాయ చర్యలు ముమ్మరం చేయాలి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

సజీవ దహనం ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ఘటనాస్థలిలో బాధితులకు సహాయ చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి సూచించారు.

**ప్రయాణికుల సజీవ దహనం.. స్పందించిన డిప్యూటీ సీఎం, మంత్రులు**

అమరావతి, మార్చి 26: మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

**ప్రగాఢ సానుభూతి: పవన్ కల్యాణ్**

మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు.

అత్యంత విషాదకరం: హోం మంత్రి అనిత

**ప్రభుత్వం అండగా ఉంటుంది: గొట్టిపాటి రవికుమార్**

ఈ ప్రమాద ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి గొట్టిపాటికి అధికారులు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

**అత్యంత విషాదకరం: మంత్రి ఆనం**

టిప్పర్‌ను ఢీకొట్టడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను అదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా పరిశీలించి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

**బాధితులకు భరోసా కల్పించాలి: మంత్రి సత్యకుమార్**

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని.. అందుకోసం వారు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వైద్య నిపుణులను పంపించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. బాధితులకు భరోసా కల్పించాలని ఉన్నతాధికారులకు మంత్రి సత్య కుమార్ సూచించారు.

**ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి: టీజీ భరత్**

రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని టీజీ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**కలచివేసింది: మంత్రి అచ్చెన్నాయుడు**

మార్కాపురం జిల్లాలో బస్సు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు.

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: పీవీఎన్ మాధవ్**

మరికొద్దిసేపటికి స్వస్థలాలకు చేరుకోవాల్సిన ప్రయాణీకులు సజీవ దహనం కావడం మాటలకు అందని విషాదమని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తెలిపారు. క్షతగాత్రులకు సహకారం అందించాలని ప్రకాశం జిల్లా బీజేపీ నేతలను ఆదేశించామన్నారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారని.. వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

# తల వంచిన ట్రంప్!

మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది.

బెడిసికొట్టిన ఆలోచన: వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ప్లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి.

ఊహకు అందని ప్రత్యర్థి వ్యూహం

ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది.

స్వదేశంలో తీవ్ర నిరసన

అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# వీరభద్ర స్వామి ఆలయం దగ్గర జెడ్ వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు!!




**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పెద్దవడుగూరు గ్రామంలో వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి గారి ఆధ్వర్యంలో రాతిదూలపు పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామంలోని చుట్టుపక్కల ప్రజలు పాల్గొని వచ్చిన వారికి అన్నదాత కార్యక్రమంలో పాల్గొన్న జెడ్ వారి కుటుంబ సభ్యులు మహిళలు అండ్ మరియు బ్రదర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి కుటుంబానికి వీరభద్ర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో విజయ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# ఈనెల 28న జరిగే ఐజేయూ ప్లీనరీని జయప్రదం చేయండి..

## 28న ప్లీనరీకి సియం చంద్రబాబు రాక..
## ఐజేయూ మెంబెర్ మాగులూరి రాంబాబు



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.** ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు సారధ్యంలో ఈనెల 27,28,29 వతేదీలలో విజయవాడలో జరిగే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) ప్లీనరీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 28 వ తేదీ శనివారం రానున్నారని, ఆరోజు ఈకార్యక్రమానికి జర్నలిస్టు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) నేషనల్ కౌన్సిల్ మెంబర్ మాగులూరి రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జాతీయ కార్యదర్శి సోమసుందర్,ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్,ఏపియూడబ్ల్యూజే ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఐవి సుబ్బారావుతో పాటు పలువురు జాతీయ,రాష్ట్ర స్థాయి నాయకలు పాల్గొని జర్ణలిస్టుల సమస్యలు,ప్రస్తుత పరిస్థితుల్లో సమాజానికి ఏవిధమైన వార్తలు అందించాలి, యూనియన్లు ఎలా పని చేయాలి,ప్రాంతీయ,జాతీయ రాజకీయాలు జర్నలిజంపై ఏవిధమైన ప్రభావం చూపుతున్నాయి,జర్నలిస్టులు–యాజమాన్యాల మద్య కొనసాగుతున్న సంబందాలు ఏవిధంగా ఉ



ండాలి,అక్రెడిటేషన్,ఇళ్ల స్థలాలు,జర్నలిస్టుల క్షేమం, సంక్షేమం,ప్రపంచంలో కృత్రిమమేధ (ఏఐ)ప్రభావం,జర్నలిస్టుల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అనేక విషయాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ముప్పై సంవత్సరాల తర్వాత ఐజేయూ 11వ ప్లీనరీ విజయవాడలో జరుగుతుందన్నారు.అదేవిధంగా సియం చంద్రబాబు నాయుడు కూడ జర్నలిస్టుల సమస్యలగురించితీసుకోబోయే నిర్ణయాలపై ప్రసంగించే అవకాశముందన్నారు. వీలైతే నజరానాలు కూడ ప్రకటించే అవకాశం లేకపోలేదన్నారు. ఈ సమావేశంలో మాట్లాడే నాయకుల విలువైన ప్రసంగాలు జర్నలిస్టులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. మూడురోజులు జరిగే ఈ ప్లీనరీ ఏర్పాట్లన్ని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు యూనియన్ నాయకుల సహకారంతో నిద్రాహారాలు కూడ మాని రేయింబళ్ళు దగ్గరుండి చూసుకుంటున్నారని తెలిపారు. కనుక ఈకార్యక్రమానికి జర్నలిస్టులు మద్ధతు తెలిపి పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐజేయూ మెంబెర్ మాగులూరి రాంబాబు కోరారు.





**అల్లూరిజిల్లా,చింతపల్లి క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** లంబసింగిపంచాయతీకి చెందిన జిలగలగడ్డ గ్రామకాపరుస్తులు 16 వరోజునిరాహార దీక్షకుచేరుకుంది.

ఈరోజుఅఖిలపక్షసంఘనాయకులతో పాడేరు ఐటిడి ప్రాజెక్టు అధికారి ముందు ఉంచిన డిమాండ్లు

1) రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలి

2) ఆదిమజాతిపి,వి,టి,జి దాడి చేసినగిరిజనేతర్లుగూడూరు, కిషోర్ గూడూరు పండు,అరుణ్ కుమార్ తదితరులుఅటెంటు మర్డర్ప పై రూూ 307 మరియు దీచీూ 109 సెక్షన్లు పెట్టి ాజ,ాుఅట్రాసిటీకేసునవోదు చేసి రిమాండుకుపంపించాలి

3) గత 16 రోజులుగానిరాహార దీక్షకు కారణమైన చింతపల్లి మండల తాసిల్దార్ గారు,ా× మరియుజ× లను ఎక్సేంజ్ శాఖ జ×,ా× లనుమరియు ట్రైబల్ వెల్ఫేర్ూజు,ణజులనుతక్షణమే సస్పెండ్ చేసివిచరణ చేపట్టాలని

4) మాకుసంపూర్ణరక్షణ కల్పించాలనికోరుతూపైనతెలిపిన డిమాండ్లను పరిష్కారం చేయనియెడలఅమరణ నిరాహారదీక్షచేయుటకుమరియుమన్యం బంద్ ప్రకటిస్తామనిఐటిడిఎ ప్రాజెక్టర్అధికారికి వినతిపత్రంఇవ్వడం జరిగిందిఈకార్యక్రమంలోదండకారణ్య విమోచనసమితిరాష్ట్రఉపాధ్యక్షులు ఎస్,భీముడు,జిల్లాఅధ్యక్షులుకె, కొత్తయ్య,జానుదీజ్పార్టీజిల్లాఇన్చార్జి కె,రాజన్,ఎస్,భాష్కర్,గిరిజనసంఘం నాయకులుకె,రామారావు,ఎస్,మల్లేష్ పాల్గోన్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు కన్నా గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** రాజుపాలెం మండలం గణపవరం గ్రామం నందు శ్రీ కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో . బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారిచే నిర్వహించబడిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం కన్నా గారు మాట్లాడుతూ.. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్.అందజేస్తారని అందరూ.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు బసవతారకం హాస్పిటల్ వారికి మరియు డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో వున్నా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దళిత గిరిజనుల పక్షపాతి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

## – హౌసింగ్ ఏఈ కురివెళ్ల జోగారావు సూర్యా

**(బెల్లంకొండ ) (క్రైమ్ కౌంటర్)** (నాయక్) మండలం హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ కురువెళ్ల జోగారావు సూర్య స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ దృష్టికి ఆంధ్ర రాష్ట్రంలోని 26 జిల్లాల వ్యాప్తంగా హౌసింగ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న దళిత, గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలనే నా విన్నపాన్ని మన ప్రభుత్వ పి.ఏ బాలరాజు ఎంతో సానుకూలంగా స్వీకరించారు. మా సమస్యల తీవ్రతను గుర్తించి, వాటిని మన నియోజకవర్గ ఆశాజ్యోతి, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దృష్టికి వారు తీసుకెళ్లడం జరిగింది. దళిత, గిరిజన బిడ్డల పట్ల ఉన్నతమైన సంకల్పం కలిగిన పి.ఏ బాలరాజు కి నా ప్రత్యేక ధన్యవాదాలు. ?ముఖ్యంగా, మా సమస్యలపై స్పందించిన తీరు అమోఘం. "దళిత, గిరిజనుల పక్షాన నిలబడేందుకు భాష్యం ప్రవీణ్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు; హౌసింగ్ ఏ ఈ జోగారావు రాగానే ఈ ఉత్తరాన్ని వారికీ అందించండి, నేనే స్వయంగా



వారిని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి మాట్లాడతాను" అని మన ఎమ్మెల్యే ప్రవీణ్ పంపిన సందేశం మాలో కొండంత ధైర్యాన్ని నింపింది. ఉద్యోగుల సంక్షేమం కోసం ఇంతటి ఉదారత చూపిస్తున్న భాష్యం ప్రవీణ్ ను భవిష్యత్తులో కూడా మిమ్మల్ని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని మా ఉద్యోగుల పక్షాన హామీ ఇస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు .

# కొండయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నక్క ఆనంద్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు వేమురు నియోజకవర్గం :** చుండూరు మండలం, పెద్దగాదెలవర్రు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తోకల కొండయ్య రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. కొండయ్య పార్ధివ దేహానికి మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ, తోకల కొండయ్య మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు ఉన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం-ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు



**చీరాల, మార్చి 26 (క్రైమ్ కౌంటర్):** చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం చీరాల ఎమ్మార్వో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితాల సవరణకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు, వివరాలలో మార్పులు వంటి అంశాలపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గత సమావేశంలో బూత్ లెవెల్ ఏజెంట్ల (బిఎల్ఏ) నియామకం గురించి సూచించిన విషయాన్ని గుర్తుచేస్తూ, తదుపరి సమావేశానికి తప్పనిసరిగా బిఎల్ఏల జాబితాను సమర్పించాలని ఆర్డీవో సూచించారు.

ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, వేటపాలెం ఎమ్మార్వో గీతా రాణి, వేటపాలెం ఎంపీడీవో రాజేష్, చీరాల మున్సిపల్ కమిషనర్ డేనియల్ పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నుంచి కీర్తి ప్రసాద్, వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి పట్టణ అధ్యక్షుడు యాతం మేరి బాబు, జనసేన పార్టీ నుంచి జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వేటపాలెం జనసేన మండలాధ్యక్షులు డాక్టర్ ఉగ్గిరాల మార్కండేయులు, సిపిఎం పార్టీ నుంచి నల్లతోటి బాబురావు, బీఎస్పీ పార్టీ నుంచి నేతాజీ భగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నుంచి షేక్ అలీమ్ తదితరులు హాజరయ్యారు.

అదనంగా ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో, మున్సిపల్ శాఖల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గుంటూరు : గ్యాస్ సిలిండర్లలో తక్కువ బరువు.. ఏజెన్సీపై కేసు నమోదు



**క్రైమ్ కౌంటర్ న్యూస్... గుంటూరు జిల్లా....**గుంటూరులోని జీఖజ కాలేజీ వెనుక ఉన్న కృష్ణ తులసి గ్యాస్ ఏజెన్సీపై లీగల్ మెట్రోలజీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లలో నిబంధనల కంటే 200 గ్రాముల నుంచి 750 గ్రాముల వరకు తక్కువ బరువు ఉన్నట్లు 5 సిలిండర్లను గుర్తించారు. సంబంధిత ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రోలజీ జేసీ మాధురిహెచ్చరించారు. ఈ మేరకు ఆ ఏజెన్సీపై కేసు నమోదు చేశారు......

# ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధరించాలి -వేటపాలెం ఎస్సై




**వేటపాలెం మార్చి 26, (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం ఎస్సై పి. జనార్ధన్ ఆధ్వర్యంలో మండలంలోని పొట్టి సుబ్బయ్యపాలెం హైవే జంక్షన్ వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు హెల్మెట్ వినియోగం యొక్క అవసరం, ప్రాముఖ్యతపై వివరంగా వేటపాలెం ఎస్సై పి. జనార్ధన్ తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎస్సై తెలిపారు. అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు, వాహనదారులు పాల్గొన్నారు.

# అట్లూరి సుబ్బారెడ్డి కి నివాళులర్పించిన గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** అట్లూరి సుబ్బారెడ్డి కి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల నకరికల్లు మండలం చేజర్ల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు అట్లూరి సుబ్బారెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త

డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవ రెడ్డి, బూచిపుడి జగన్నాథ్ రెడ్డి, అట్లూరి వెంకట రెడ్డి, చాగంటి చంద్రశేఖర్ రెడ్డి, తోట శ్రీనివాసరావు, ఉమ్మ వెంకట రెడ్డి, బొడ్లపాటి బాలి రెడ్డి, గుంజ అంజి, ఇరుగుని ఎలమంద, అట్లూరి లక్ష్మారెడ్డి, ఉమ్మ లక్ష్మారెడ్డి, వజ్రాల అంజి రెడ్డి, అట్లూరి పుల్లారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవతో నలుగురికి ఉద్యోగ భృతి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రన్న ఇచ్చిన మాట తప్పకుండా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నారని అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం గురువారం అన్నారు . పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



చొరవతో అచ్చంపేట మండలంలోని నలుగురికి ప్రభుత్వం నుండి హెల్త్ డిపార్ట్మెంట్లో ఆశా వర్కర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన కూటమి ప్రభుత్వానికి అచ్చంపేట ఓటమి నాయకుల తరఫున నందిగం కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు పాటిబండ్ల బాపిరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ఎడ్లపల్లి బుచ్చిబాబు, డాక్టర్ స్రవంతి పాల్గొన్నారు. అచ్చంపేట, మిట్టపాలెం, కోగంటి వారి పాలెం, కొండూరు గ్రామాలకు ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులుకు నియమక పత్రాలు నాయకులు అందజేశారు.

# బాలల భిక్షాటనపై తనిఖీలు

పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటే చర్యలు తప్పదు: అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ షేక్ సుభాని హెచ్చరిక.




**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట** – పట్టణంలో బాలకార్మిక వ్యవస్థను మరియు బాలల భిక్షాటనను నిర్మూలించి, చిన్నపిల్లల చేత పనులు చేయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని లేబర్ అసిస్టెంట్ కమిషనర్ షేక్.సుభాని తెలిపారు. గురువారం లేబర్ డిపార్ట్మెంట్,ఉమెన్ వెల్ఫేర్,సోషల్ వెల్ఫేర్, డీసీపీయూ మరియు నీడ్స్ ఎన్జీవో అధికారుల బృందం సంయుక్తంగా నరసరావుపేట పట్టణంలోని పలు దుకాణాలు,హోటళ్లు మరియు ప్రధాన కూడళ్లలో దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా బాలలతో భిక్షాటన చేయిస్తున్న వారిపై అధికారులు కేసులు నమోదు చేశారు.పలు వ్యాపార సంస్థల్లో పని చేస్తున్న బాలకార్మికులను గుర్తించి వారిని విముక్తులను చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ సుభాని మాట్లాడుతూ చదువుకోవాల్సిన పిల్లల చేతుల్లో పుస్తకాలు ఉండాలి కానీ పనిముట్లు కాదన్నారు.చట్టాన్ని అతిక్రమించి ఏ ఒక్కరు చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్నా వారి చేత భిక్షాటన చేయించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు.ఈ డ్రైవ్‌లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాంబశివరెడ్డి,డీసీపీఓ శౌరిరాజు,ప్రశాంత్, జయరాజు,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సంతోష్,నీడ్స్ ఎన్జీవో కోఆర్డినేటర్ రామచంద్రరావు,ఎం. ప్రేమ్ కుమార్ మరియు రెండవ పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈగల్ టీం తనిఖీల్లో గంజాయి పట్టివేత,, 8 మంది అరెస్ట్




**చీరాల, మార్చి 26 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాలలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు బట్టబయలు చేశారు. పూరి--తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో ఈగల్ టీం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, అనుమానాస్పదంగా ఉన్న ప్రయాణికులపై సోదాలు చేపట్టారు.

ఈ సోదాల్లో గంజాయి ప్యాకెట్లు, గంజాయి కలిపిన చాక్లెట్లు బయటపడినట్లు అధికారులు తెలిపారు. మొత్తం సుమారు 8 కిలోల గంజాయితో పాటు దాదాపు 80 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలో 8 మంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. గంజాయి రవాణా వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై లోతైన దర్యాప్తు చేపట్టినట్లు బాపట్ల డీఎస్పీ జగదీష్ నాయక్ వెల్లడించారు. ఈ తనిఖీల్లో బాపట్ల,చీరాల ఆర్పిఎఫ్, జి ఆర్ పి ఎఫ్, సివిల్ పోలీసులు, డాగ్ స్క్వాడ్, ఈగల్ టీం పాల్గొన్నాయి

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం. -గార్లపాటి దాసు.



**క్రోసూరు...** షెడ్యూల్డ్ కులాల వారు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారు తమ కుల గుర్తింపును కోల్పోతారని తద్వారా 1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని క్లాజ్ 111 ప్రకారం వారికి లభించే ప్రయోజనాలను పొందేందుకు అనర్హులవుతారని సుప్రీం కోర్ట్ తీర్పునివ్వడం రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనర్బల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాస్ అన్నారు. గురువారం చిలక భాస్కరరావు ఇంటి వద్ద పత్రిక విలేకరులతో దాసు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం అంటరానితనం వంటి అంశాల ఆధారంగా దేశవ్యాప్తముగా సర్వే నిర్వహించి షెడ్యూల్డ్ కులాలను గుర్తించి. ఆ కులాల పేర్లను జాబితాలో చేర్చాలని రాష్ట్రపతిని ఆదేశించడం జరిగిందనీ కులాలను గుర్తించేటప్పుడు మతాన్ని ప్రస్తావించే అధికారాన్ని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 రాష్ట్రపతికి ఎన్నడు ఇవ్వలేదన్నారు. కుట్రపూరితముగా కేవలం షెడ్యూల్డ్ కులాల విషయములో మాత్రమే క్లాజ్ 111నీ పెట్టడమే చట్ట విరుద్ధమనీ అన్నారు. క్లాజ్ 111 భారత రాజ్యాంగ మౌలిక స్వరూపానికి అనుగుణంగా లేనందున భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 13 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులోని క్లాజ్ 111 చట్టరీత్య చెల్లదన్నారు. కానీ సుప్రీం కోర్టు ఇది ఒక కీలకమైన అంశం అయినప్పటికీ రాష్ట్రపతి ఉత్తర్వు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 13ను అధిగమించలేదని సత్యాన్ని. వాస్తవాన్ని సుప్రీం కోర్ట్ విస్మరించింది ఇది ముమ్మాటికి దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని గార్లపాటి దాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెపాగ ప్రశాంతి. పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు. ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం అచ్చంపేట మండల అధ్యక్షుడు తుడుం ఇమ్మానుయేలు. పెదకూరపాడు మండల అధ్యక్షులు మందడపు నాగయ్య. ఇంటూరు పిచ్చయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగు నింపిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కి ఫారం కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ పునరుద్ధరించిన కూటమి ప్రభుత్వం!!




**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం లోని ఆర్డిటి సంస్థకు ఫ్సీరా లి తిరిగి ప్రారంభం కావడంతో పెద్దవడుగూరు మండలంలోని గ్రామాల ప్రజలు ఆనందంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో కూటమి ప్రభుత్వ నాయకులు, స్టేట్ చైర్మన్ అరికటిక హరికృష్ణ రావు, మండలం కన్వీనర్ నాగేష్ రెడ్డి, దిమ్మగుడి రాజారెడ్డి, గుత్తి,అనంతపురం ప్రసాదు, చిన్న గోవిందు, పూనా కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, లక్ష్మీనారాయణ, రంగప్ప, చిరంజీవి, పరదేశి నారాయణస్వామి, నాయకులు పాల్గొనడం జరిగింది.

క్రైం కౌంటర్ ప్రకాశం

శుక్రవారం 27 మార్చి 2026

# రోడ్డు ప్రమాదంపై దారపనేని దిగ్భ్రాంతి

*అద్దంకి మనోహర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని*



**పామూరు, మార్చి 26, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పుకోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన అద్దంకి మల్లికార్జున కుమారుడు మనోహర్ హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతూ శ్రీరామనవమి సందర్భంగా స్వగ్రామానికి ప్రైవేటు ట్రావెల్స్ లో వస్తుండగా మార్కాపురం మండలం రాయవరం దగ్గర జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒంగోలు కిమ్స్ లో చికిత్స పొందుతున్న మనోహర్ ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించారని దారపనేని తెలిపారు. అద్దంకి మనోహర్ ను నాగినేని రమేష్ బాబు, మిరియం సుబ్బరాయుడు పరామర్శించారు.ప్రైవేట్ ట్రావెల్స్ నియమ నిబంధనలు పాటించకుండా, ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, అధికారులు ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను నామమాత్రంగా తనిఖీ చేసి ఆ తరువాత పట్టి పట్టకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రమాదం జరిగి 8 గంటలు అయినా హరికృష్ణ ట్రావెల్స్ యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని, కనీసం మృతుల కుటుంబాలకు పరామర్శించిన దాఖలాలు కూడా లేవని, హరికృష్ణ ట్రావెల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని, మృతుల కుటుంబాలకు తగిన పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్య ధోరణితో ప్రైవేట్ ట్రావెల్స్ నడుపుతున్న హరికృష్ణ ట్రావెల్స్ బస్సు13 మంది నిండు ప్రాణాలు బలిగొన్నదనీ, ఆ కుటుంబాలో విషాదఛాయలు అలుముకున్నాయని, గత 6 నెలల్లో ఇది నాలుగో బస్సు ప్రమాదం, ఈ ఘటనల్లో దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయారని, కఠినమైన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలు ఆగుతాయని, అధికారులు అన్ని ట్రావెల్స్ బస్సులు అండ్ రవాణా సంస్థలను తనిఖీ చేయాలని, తెలుగు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు ఈ సంఘటనలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి



**క్రైమ్ కౌంటర్ న్యూస్..,మార్కాపురం జిల్లా.....** అమరావతి, మార్చి 26 :- మార్కాపురం జిల్లా, రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి సమాచారం తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు హరికృష్ణ ట్రావెల్స్ కు చెందిన ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మరో 20 మందిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు....

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**పామూరు, మార్చి26, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి చైత్ర శుద్ధ నవమినాడు శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరామచంద్రుల వారు జన్మించిన పవిత్రమైన రోజు. ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరామచంద్రుల వారి జన్మదినం, సీతారామ కళ్యాణం ఈరోజే జరుపుకుంటారు. ఇది మానవాళికి సత్యం, ధర్మం, న్యాయం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ భక్తి నిష్టతో ఆచరించాల్సిన ముఖ్యమైన పండుగ అని, ఈ పవిత్రమైన రోజునే భద్రాచలం వంటి పుణ్యక్షేత్రాలలో సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా జరుపుతారని, శ్రీరామచంద్రుల వారు ఆదర్శ గుణాలకు, ధర్మ నిరతికి ప్రతిరూపం అని, ఆయన జీవితం మానవులకు ఆదర్శవంతమైన మార్గాన్ని చూపిస్తుందని, ఈ రోజున రామాయణ పారాయణం, భజనలు, సత్సంగాలు నిర్వహిస్తారని దారపనేని పేర్కొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించడం, ఓం నమో నారాయణాయ, లేదా రామ రామ రామేతి మంత్రాలను జపించడం కోటి జన్మల పుణ్యాన్ని ఇస్తుందని భక్తులకు అపారమైన నమ్మకమని, శ్రీరామనవమి రోజున ప్రత్యేకంగా పానకం, వడపప్పును నైవేద్యంగా సమర్పిస్తారని, రామనామ స్మరణంతో సకల కష్టాలు, దోషాలు తొలగిపోయి జీవితంలో సంతోషం, శాంతి, సంపదలు కలుగుతాయని భక్తులకు అపారమైన విశ్వాసం అని దారపనేని తెలిపారు.

## ప్రాణాల సైతం లెక్కచేయకుండా క్షతగాత్రులను కాపాడిన మార్కాపురం సిఐ సుబ్బారావు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా.....** ప్రాణాల సైతం లెక్కచేయకుండా క్షతగాత్రులను కాపాడిన మార్కాపురం సిఐ సుబ్బారావు మార్కాపురం మండలం రాయవరం మెడికల్ కళాశాల వద్ద జరిగిన రోడ్డు సమాచారాన్ని తెలుసుకున్న సీఐ సుబ్బారావు వెంటనే అగ్గి ఆహుతి అయిన బస్సులకు ఎక్కి క్షతగాత్రులను బయటకు తీయడంలో కీలకపాత్ర పోషించారు బస్సులో ఒకవైపు మంటలు వస్తున్న మరొకవైపు క్షతగాత్రులను బయటకు తీసేందుకు అహర్నిశలు శ్రమించి క్షతగాత్రులను బయటికి తీశారు .శభాష్ సుబ్బారావు సార్....

## ఒకవైపు ఆర్తనాదాలు మరోవైపు అగ్నికి ఆహుతి అవుతున్న మృతదేహాలు వాటి రెండిటి నడుమ సహాయక చర్యలు

*మార్కాపురం ప్రాంత ప్రజల మనసులు గెలుచుకున్న పోలీసు, అగ్నిమాపక శాఖ, 108, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది*

**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా...** ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఎంతో బాధ్యతతో తమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తారు. వీరిలో కొందరు మాత్రమే మనుషుల మనసులు గెలుచుకుంటారు. ఈ కోవలోనే మార్కాపురం సిఐ పి. సుబ్బారావు అగ్నిమాపక కేంద్రం అధికారి ఆర్. రామకృష్ణ నిలిచారు. వివరాల్లోకెళ్తే బుధవారం రాత్రి జగిత్యాల నుండి నెల్లూరు జిల్లా కలిగిరికి ప్రయాణికులతో బయలుదేరిన ఒక ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన బస్సు గురువారం ఉదయం మార్కాపురం జిల్లా మార్కాపురం మండల పరిధిలోని రాయవరం గ్రామ సమీపంలో అనుకోని ప్రమాదం సంభవించి అగ్నికి ఆహుతి అవుతున్నట్లు సమాచారం అందుకున్న మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు, మార్కాపురం అగ్నిమాపక కేంద్రం అధికారి ఆర్. రామకృష్ణ హుటాహుటిన తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని తమ ప్రాణాలను, తమ సిబ్బంది సైతం పణంగా పెట్టి క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్ల సహాయంతో తమ తమ శాఖలకు చెందిన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. దట్టమైన అగ్నికీలలు ఎగసిపడుతున్న తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇరువురు అధికారులు ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తూ సహాయక చర్యలు ముందుకు తీసుకొని వెళ్లారు. ఎప్పటికప్పుడు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహాయంతో అంబులెన్స్ సిబ్బంది సహకారాలతో క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. పూర్తిస్థాయిలో మంటలను అదుపులోకి చేసిన మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, అగ్నిమాపక కేంద్రం అధికారి ఆర్. రామకృష్ణ అగ్నికి ఆహుతైన బస్సులోకి ప్రవేశించి చల్లా చెదురుగా పడి ఉన్న మృతదేహాలను వారి శరీర భాగాలు ఎక్కడ మిస్ కాకుండా జాగ్రత్తగా వాటిని వాలంటీర్ల సహాయంతో





క్రిందకు దించేందుకు తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మృతదేహాలను కిందికి దించారు. ఈ ఇరువురు అధికారులు చూపించిన చొరవకు అక్కడి ప్రజలు కళ్ళల్లో నీళ్లు చమ్మగిళ్ళకు తప్పలేదు. ఇలాంటి అధికారులు తమ ప్రాంతంలో సేవలు అందించడం నిజంగా ఈ ప్రాంత ప్రజల అదృష్టమని కొనియాడారు. ఈ ఇరువురి అధికారుల ఉద్యోగ నిబద్ధత ఈ పశ్చిమ ప్రకాశానికి ఎంతో గర్వకారణమని అభివర్ణించారు.....

## 13 మంది ప్రాణాలు తీసిన హరికృష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ డొక్కు బస్సు..



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...**జగిత్యాల నుండి నిన్న సాయత్రం 5--30 కు బయలుదేరిన బస్సు.. మొత్తం 41 మంది తో వెళ్తున్న బస్, జగిత్యాలలో ఇద్దరు, కోరుట్లలో 6 గురు బస్ ఎక్కిన ప్రయాణీకులు..

ఏపీ లోని మార్కాపురం కు వెళుతుండగా మధ్యలో పని చేయని బస్ సెన్సార్లు., బస్ ఆగిపోవడంతో సుమారు గంట సేపు మరమ్మతులు చేసుకుని అనంతరం తిరిగి బయలుదేరిన బస్సు ...

బస్ లోని స్టీరింగ్ పట్టివేయడంతో ప్రమాదం జరిగిందని తెలిపిన బస్ సెకండ్ డ్రైవర్..,గంట సేపయితే గమ్య స్థానం చేరుతుందనగా జరిగిన ప్రమాదం..

మృతుల్లో ఎక్కువ శాతం సెమీ స్లీపర్ లో పడుకున్న ప్రయాణికులు కావడం, బస్ అద్దాల వద్ద ఉన్న ఇనుప చువ్వలు ఉండడంతో తప్పించుకోలేకపోయిన ప్రయాణికులు.. ఈ ఘటనకు పీఎం మోడీ, సీఎం లు రేవంత్ చంద్రబాబు ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు...

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన .. బోయల్ల నారాయణరెడ్డి, వరికూటి చిరంజీవి




**పామూరు, మార్చి26, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు , శ్రేయోభిలాషులకు టిడిపి సీనియర్ నాయకులు సి ఎస్ పురం మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి, వరికూటి చిరంజీవి (రియాల్టర్ ) లు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి చైత్ర శుద్ధ నవమినాడు శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరామచంద్రుల వారు జన్మించిన పవిత్రమైన రోజు. ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరామచంద్రుల వారి జన్మదినం, సీతారామ కళ్యాణం ఈరోజే జరుపుకుంటారు. ఇది మానవాళికి సత్యం, ధర్మం, న్యాయం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ భక్తి నిష్టతో ఆచరించాల్సిన ముఖ్యమైన పండుగ అని వారు తెలిపారు.

## సచివాలయానికి తాళాలు నిరసన వ్యక్తం చేసిన ప్రజలు




క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,మండలంలోని ఓగూరు గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రాలలో పని చేసే సిబ్బంది కార్యాలయాల తలుపులు తీసి, ఏదో ఒక నెపంతో గ్రామస్తులకు అందుబాటులో లేకుండా బయటతిరుగుతూ ,బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు ఆగ్రహంతో సచివాలయానికి రైతు సేవా కేంద్రానికి తాళాలను వేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు ఉ దాసీనతో వ్యవహరించడం వల్లే సచివాలయం ,రైతు సేవ కేంద్రం ప్రజాసేవకు దూరంగా ఉన్నాయని, సిబ్బంది జవాబుదారీ తనానికి తిలోదకాలు ఇచ్చారని, దీనితో ఈ రెండు కార్యాలయాలకు తాళాలను వేసి నిరసనను గ్రామ ప్రజలు తెలియజేశారు.

## రాయవరం రోడ్డు ప్రమాదం మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం బుర్రా మధుసూదన్ యాదవ్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్ – ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న సంఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం మిగిలిన అందరూ తీవ్ర గాయాల పాలవడం అత్యంత విషాదకరమని మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ అన్నారు.మృతుల కుటుంబాలకు తన ప్రగడ సానుభూతి తెలియజేస్తూ మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుణ్ణి కోరుతున్నానని పేర్కొన్నారు.రాష్ట్రంలోనే ఈ ప్రమాదం అత్యంత విషాదకరమైందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసి బాధితులకు వైద్య సేవలను అందించాలని తెలియ జేశారు.రాష్ట్రంలో ప్రవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలను తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం ప్రకటించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని మృతుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్రేషియో ప్రకటించి ఇవ్వాలని కోరారు.

## వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను పరామర్శ కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



నెల్లూరు, కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,ఇటీవలమాతృవియోగం చెందిన ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పరామర్శించారు.నగరం లోని ఆయన నివాసానికి వెళ్లి ఆయన వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని, దేవుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.అజీజ్ తల్లి సేవలను స్మరించుకుంటూ, ఆమె మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. ఆయనతో పాటు కావలి నియోజకవర్గ టీడీపీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ అలహర్ ఉన్నారు.

## బస్సు ప్రమాదం పరిశీలించిన ఎంపీ మాగుంట

ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,మార్కాపురం లో రాయవరం గ్రామం వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం పరిశీలించారు.





క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదస్థలిని పరిశీలించిన హోంమంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి....

## మార్కాపురం బస్సు ప్రమాదం చాలా బాధాకరం - ఇర్ఫాన్





క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.... మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్‌తో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘర్షణకు గురైన ఘటన చాలా బాధాకరం. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు సజీవ దహనం కావడంపై మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం మైనారిటీ యువ నాయకుడు ఇర్ఫాన్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతాత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడి, గాయాలతో బాధపడుతున్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రమాదానికి కారణాలపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.....

## రాయవరం రోడ్డు ప్రమాదం ,13 మంది మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హోం మినిస్టర్ గారు మరియు రవాణా శాఖ మంత్రి ..



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...రాయవరం వద్ద జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని . మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ,తో, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి ,తో , ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి ,తో,కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గార్లతో మరియు ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు ,తో కలిసి ఘటనపై స్పందించిన ఆయన టిప్పర్ -- ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఈ ప్రమాదం ఎంతో బాధాకరమని, ఈ ఘటన బాధిత కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిందని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మార్కాపురం జిల్లా ఆసుపత్రికి వెళ్లిన మంత్రులు గాయపడిన వారిని పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 13 మంది కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు.....



క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా, రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ట్రావెల్ బస్సు మంటల్లో చిక్కుకొని 13 మంది సజీవదహనం అవ్వడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాం. ప్రమాదంలో గాయపడ్డ 20 మంది క్షతగాత్రులు వెంటనే కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. అలాగే వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల సంఖ్య పెరగకుండా చూడాలని, చనిపోయిన వారి కుటుంబాలకు వెంటనే 50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించాలని, ప్రమాదానికి గల కారణాలపై తక్షణం ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ,ని డిమాండ్ చేస్తున్నాం.





క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....మార్కాపురం బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇంచార్జ్ అన్నా రాంబాబు .ఈ ప్రమాద ఘటనలో 13 మంది సజీవ దహనం అయ్యారు. అలానే 10 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా.. వారి ఆరోగ్య పరిస్థితిపై వైయస్ఆర్‌సీపీ నేతలు ఆరా..!!

## మార్కాపురం జిల్లా బస్సు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన వైయస్ఆర్‌సీపీ నేతలు



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....రాయవరం సమీపంలో కంకర లోడుతో వస్తున్న టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో 13 మంది సజీవ దహనం.. 10 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు విషయం తెలియగానే ఘటనా స్థలాన్ని పరిశీలించి.. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడి ధైర్యం చెప్పిన వైయస్ఆర్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు , జంకె వెంకటరెడ్డి ,క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచన

క్రైమ్ కౌంటర్
విజయవాడ

# తిరుమల ఘాట్‌లో 'న్యూటన్' బస్సు పనితీరు పరిశీలన




**మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమల: తిరుమల కొండను కాలుష్య రహితంగా మార్చేందుకు తిరుపతి నుంచి డీజిల్ బస్సుల స్థానంలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే 64 బస్సులను కనుమదారుల్లో నడుపుతున్నారు. తిరుమలలోనూ భక్తులకు ఉచిత రవాణా కోసం మరో 12 ఎలక్ట్రిక్ బస్సులు(ధర్మరథాలు) అందుబాటులో ఉన్నాయి. 34 ఈవీ కార్లను అధికారులు వినియోగిస్తున్నారు. తిరుమల–తిరుపతి మధ్య పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే నడపాలనే సీఎం చంద్రబాబు లక్ష్యం మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జిల్లాకు 350 బస్సులను విడతల వారీగా ఇచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాయి. తొలి విడతలో 50 బస్సులను మంగళం డిపోకు కేటాయించారు.

ఈ క్రమంలో తిరుమలకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని అనేక ఆటోమొబైల్ సంస్థలు తమ ఈవీ బస్సులను తిరుమల–తిరుపతి మధ్య నడిపేందుకు పోటీ పడుతున్నాయి. టెండర్ల నిబంధనల మేరకు ఇటీవల కొన్ని సంస్థలు ముందుకు రాగా వాటి టెస్ట్ రైడ్‌లు మొదలయ్యాయి. తాజాగా, 'న్యూటన్' ఆటో సంస్థకు చెందిన ఈవీ బస్సుల పనితీరును ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తున్నారు. డీపీటీవో జగదీష్ ఆధ్వర్యంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ బాలాజీ బృందం న్యూటన్ బస్సు టెస్ట్‌రైడ్ చేస్తున్నారు. ఇప్పటికే తిరుపతి–కాణిపాకం మధ్య టెస్టులను పూర్తిచేసిన వీరి బృందం రెండు రోజుల నుంచి తిరుమల–తిరుపతి ఘాట్‌రోడ్లలో బస్సును తిప్పుతూ పరిశీలన చేస్తున్నారు. ఫ్రంట్‌డోర్‌తో పాటు మిడిల్ డోర్ సదుపాయం కలిగిన ఈ బస్సు తొలిమూడురోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మలుపుల్లో సైతం సులువుగా ప్రయాణించడాన్ని గుర్తించారు. లోడ్, స్పీడ్, రేంజ్ వంటి వాటిని నమోదు చేసి త్వరలోనే వీరి బృందం నివేదిక సమర్పించనుంది. అలాగే మరికొన్ని సంస్థల ఈవీ బస్సులను కూడా పరిశీలన చేసి ఇచ్చే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. దీంతో రానున్న రోజుల్లో తిరుమల–తిరుపతి మధ్య పూర్తిస్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులే నడవనున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం.. స్పందించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

**అమరావతి, మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం సమీపంలో టిప్పర్, ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొని 13 మంది మృతిచెందారు. ఈ ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్, బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నిర్మల్ నుంచి ఏపీలోని నెల్లూరుకు వెళ్తున్న హరికృష్ణ ప్రైవేటు ట్రావెల్స్ బస్సుకు ప్రమాదం జరిగినట్లు సీఎంకు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో 20 మందిని తక్షణమే వివిధ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని వివరించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

'రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం తీవ్రంగా కలచివేసింది. టిప్పర్– ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలవడం బాధాకరం. క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయంపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. మృతుల కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా' అని మంత్రి లోకేశ్ తెలిపారు.




# దరఖాస్తుదారులపై రవాణా ఉద్యోగి 'ప్రతాపం'

## ఐదు లక్షల లంచం ఇవ్వాలని వేధింపులు
## అడిగినంత ఇవ్వకుంటే కొర్రీలతో కాలయాపన
## అవినీతి ముఠాపై ఎంపీకి బాధితుల ఫిర్యాదు



**మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలు (డీటీసీ) రవాణా శాఖలో కొందరికి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. డీటీసీ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకొనేవారిని ఆ శాఖ సిబ్బంది లంచాల కోసం వేధిస్తున్నారు. తమకు రూ.లక్షల్లో ముట్టజెప్పకపోతే వారి దరఖాస్తును కేంద్రానికి పంపకుండా కొర్రీలు వేసి ఆపేస్తున్నారు. రవాణాశాఖ కమిషనరేట్‌లో తమపై 'ప్రతాపం' చూపిస్తోన్న ఉద్యోగి వేధింపుల గురించి కొందరు బాధితులు ఓ ఎంపీకి ఫిర్యాదు చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 70 శాతం డ్రైవర్ల తప్పిదం వల్లే సంభవిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. డ్రైవింగ్‌లో యువతకు శిక్షణ ఇచ్చి పారదర్శకంగా డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసి ఇటు ప్రమాదాల నివారణతో పాటు అటు యువతకు ఉపాధి కల్పించాలని భావించింది. దీనిలో భాగంగా దేశంలోని ప్రతి జిల్లాకు రెండు డీటీసీలు మంజూరు చేసింది. రెండెకరాల స్థలం ఉన్నవారు డీటీసీ ఏర్పాటుకు ముందుకొస్తే కేంద్రం రూ.2.5 కోట్ల ఆర్థిక సాయం అందిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 53 కేంద్రాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించి, వాటిని రవాణా శాఖ పరిశీలించిన తర్వాత కేంద్ర రవాణా శాఖకు పంపాల్సి ఉంది. తొలి విడతలో భాగంగా ఏపీలో 27 డీటీసీల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సొంత భూమి లేనివారు ఇతరుల వద్ద లీజుకు తీసుకున్నా కలెక్టర్లు అనుమతిచ్చారు. అయితే రాష్ట్ర రవాణా శాఖ హెడ్‌క్వార్టర్స్ నుంచి కేంద్రానికి దరఖాస్తులు పంపే ముందు దరఖాస్తుదారులకు ఫోన్లు వెళ్లాయి. వాటిలో ఏదో ఒక లోపం చూపిస్తూ ఓ ఉద్యోగి వారినుంచి లంచం డిమాండ్ చేశారు. కొందరు ఆయన అడిగినంత సమర్పించుకున్నారు. మరికొందరు ఇంకా మంజూరు కాకముందే ఎలా ఇస్తామని ప్రశ్నించారు. అయితే ప్రశ్నించే వారిపై ప్రతాపం చూపించడం కంటే వారిలో 'చైతన్యం' నింపితే వసూలు సులభంగా ఉంటుందంటూ మరో ఉద్యోగి రంగంలోకి దిగారు. 'మీరూ బాగుండాలి.. మేమూ బాగుండాలి.. మీకు కేంద్రం నుంచి రూ.2.5కోట్లు వస్తున్నాయి.. అందులో 2శాతం మాకు ఇవ్వలేరా..' అంటూ బేరమాడినట్లు తెలిసింది. మరోవైపు గడువు సమయం దగ్గర పడుతుండటంతో బాధిత దరఖాస్తుదారులు ఉభయగోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎంపీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. టీ20 ప్రపంచకప్ టికెట్ల కోసం తనకు ఫోన్‌చేసిన ఒక ప్రజాప్రతినిధితో సదరు ఎంపీ ఈ విషయాన్ని పంచుకున్నారు. ఎట్టకేలకు కొంతమేర సడలింపులతో దరఖాస్తులు కేంద్ర రవాణా శాఖకు పంపినట్లు సమాచారం. చిన్న ఉద్యోగి.. పెద్ద వ్యాపారాలు! డీటీసీల దరఖాస్తుదారుల నుంచి లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రవాణాశాఖ ఉద్యోగి గురించి ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీశాయి. చిన్న ఉద్యోగం చేసే ఆ వ్యక్తి రోజుకో వాహనంలో విధులకు హాజరవుతారు. సమయ పాలన లేకుండా రావడమే కాకుండా తనకు తోచినప్పుడు బయటకు వెళ్లిపోతారు. సహచర మహిళా ఉద్యోగి ఒకరు పూర్తిగా సహకరిస్తూ, ఆయన పేరుతో తేదీ లేని లీవ్ లెటర్‌ను సిద్ధంగా ఉంచుకుంటారని సమాచారం. కమిషనర్ తనిఖీ చేస్తే సెలవు పెట్టారని చెప్పేందుకు ముందు జాగ్రత్త అని తెలిసింది. సదరు ఉద్యోగి విజయవాడలో ఒక ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు తేలింది. ఈవెంట్ మేనేజ్‌మెంట్ కూడా చేసే ఆయనకు బెజవాడలోని ఓ పబ్‌లో భాగస్వామ్యం ఉన్నట్లు గుర్తించారు.

# తిరుపతి ఎస్ఐహెచ్ఎం సిబ్బంది వేతన కష్టాలకు తెర

**మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** తిరుపతి స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సిబ్బంది వేతన కష్టాలకు తెరపడింది. పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్ చొరవతో రూ.84 లక్షల బకాయి వేతనాలు విడుదలయ్యాయి. గత ప్రభుత్వ వైఖరి కారణంగా గత 22 నెలలుగా జీతాలు నిలిచిపోయి సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి. ఈ సమస్య పరిష్కారం కోసం మంత్రి కందుల దుర్గేశ్‌తో పాటు కూటమి ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌ను టీచింగ్, నాన్–టీచింగ్ సిబ్బంది కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి, త్వరితగతిన నిధులు విడుదల చేయడానికి కృషి చేసినందుకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# విజయమ్మ లేఖ సుప్రీం కోర్టు తీర్పుతో సమానం



**మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కడప,: 'విజయమ్మ రాసిన లేఖపై వైసీపీ అనవసరమైన రాద్ధాంతం చేసింది. ఆస్తులపై ఆమె రాసిన లేఖ సుప్రీం కోర్టు తీర్పుతో సమానం' అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అరటి రైతులను ఆదుకోవాలంటూ బుధవారం ఆమె కడప జేసీ నిధి మీనాకు వినతిపత్రం అందించారు. తొలుత షర్మిల అరటి కాయలను వాహనంలో వేసుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి స్వయంగా నడుపుతూ కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఆమె వెంట కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా వచ్చారు. అనంతరం షర్మిల కలెక్టర్ కార్యాలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. "వైసీపీ నేతలను కుక్కలని నేను అనలేదు. 'విజయమ్మ మాట్లాడవద్దంటే మాట్లాడుతున్నారు... అంటే మొరగడం కుక్కల నైజం' అని మాత్రమే నేనన్నాను. వాళ్లే భుజాలు తడుముకుంటున్నారు. వైసీపీ జోలికి నేను వెళ్లను. నా జోలికి వస్తే మాత్రం అఫెన్స్ గేమ్ ఆడడం నాకూ తెలుసు. నా లక్ష్యం జగన్ కాదు. వైసీపీ సైతాన్ సైన్యం మూలానప్రతిసారీ సంజాయిషీ చెప్పుకోవాల్సి వస్తోంది. జగన్ మార్చి 11, 2024న బనానా ఇంటిగ్రేటెడ్ ప్లాంటు పులివెందులలో ప్రారంభించారు. ఇది ఎన్నికల కోసం చేసిన స్టంట్ మాత్రమే. ఆ రోజు ప్లాంటులో కనీస వసతులు లేవు. నేను ప్రభుత్వాన్ని మాత్రమే ప్రశ్నించా. అరటి రైతుల కోసం నా పోరాటానికి మద్దతు పలకాల్సింది పోయి కోడిగుడ్డుపై ఈకలు పీకుతారా? సీఎంగా ఉండి బనానా ప్రాసెసింగ్ యూనిట్ ఎందుకు నడపలేదు? గల్ఫ్ యుద్ధం వల్ల ఎగుమతులు ఆగిపోయాయి. టన్నుధర రూ.26 వేల నుంచి రూ.4వేలకు పడిపోయింది. కడప జిల్లాలో కోల్డ్ స్టోరేజీ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. టన్ను అరటికి మద్దతు ధరగా రూ.12వేలిచ్చి ప్రభు త్వం కొనుగోలు చేయాలి" అని షర్మిల అన్నారు.

# దేశంలో పెట్రోల్, ఎల్పీజీ కొరత లేదు..




**న్యూఢిల్లీ, మార్చి 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. కేంద్రం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపి వేసింది. అయితే, దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత తీవ్రంగా ఉందంటూ కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో జనం పెట్రోల్ స్టేషన్‌లకు, గ్యాస్ ఏజెన్సీలకు క్యూ కడుతున్నారు. ఒక రకంగా దేశంలో ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఆయిల్, గ్యాస్ కొరతపై పెట్రోలియం, సహజ వాయు మంత్రిత్వ శాఖ స్పందించింది.

భారతదేశంలో పెట్రోలియం, ఎల్పీజీ సరఫరా పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రిటైల్ ఇంధన అవుట్‌లెట్లలో సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపింది. ఎక్కడా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదని అంది. ప్రజలు ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేస్తున్న తప్పుడు సమాచార ప్రచారాలకు మోసపోవద్దని మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ధరల పెరుగుదల, రేషన్ విధానం, వాహనాలకు ఆడ్–ఈవెన్ పరిమితులు, ఇంధన స్టేషన్ల మూసివేత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయని వెల్లడించింది.

కొన్ని దేశాలు 'జాతీయ ఇంధన అత్యవసర పరిస్థితి'ని కూడా ప్రకటించాయని తెలిపింది. భారతదేశానికి అలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని అంది. ప్రస్తుతం భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 41 కంటే ఎక్కువ సరఫరాదారుల నుంచి.. హోర్ముజ్ జలసంధి ద్వారా ముందుగా వచ్చిన దానికంటే ఎక్కువ ముడి చమురు అందుకుంటోందని వెల్లడించింది. భారతీయ ఆయిల్ కంపెనీలు వచ్చే 60 రోజుల ముడి చమురు సరఫరా కోసం ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నాయని పేర్కొంది.

క్రైమ్ కౌంటర్
సినిమా

శుక్రవారం 27 మార్చి 2026



# మహేష్, పవన్ సినిమాలకు నో చెప్పిన స్టార్ నటుడు..

తెలుగు సినిమా చరిత్రలో ఫ్యామిలీ హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటుడు ఆయన. ఆయన సినిమా వస్తుందంటే చాలు ఆడియన్స్ థియేటర్స్ కు క్యూ కట్టేవారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఆ స్టార్ హీరోల సినిమాలను ఎక్కువగా ఇష్టపడేవారు. అంతే కాదు లేడీస్ లో ఆయనకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఎవర్ గ్రీన్ సినిమాలు చేసి తెలుగు సినిమా చరిత్రలో చెరగని ముద్ర వేశారు. అయితే హీరోగా రాణించిన ఆయన సహాయక పాత్రల్లో చేయడానికి మాత్రం వెనకడుగు వేశారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోల సినిమాలకు కూడా నో చెప్పారు. ఇంతకూ ఆ హీరో ఎవరో తెలుసా.? ఆయన మరెవరో కాదు టాలీవుడ్ సోగ్గాడు శోభన్ బాబు. హీరో శోభన్ బాబు అసలు పేరు ఉప్పు శోభనాచలపతిరావు. 1937, జనవరి 14న కృష్ణా జిల్లా, చిన్న నందిగామలో ఒక రైతు కుటుంబంలో జన్మించిన శోభన్ బాబు గారు, సినిమాల పట్ల, నాటకాల పట్ల చిన్నప్పటి నుంచే మంచి ఆసక్తిని పెంచుకున్నారు. సినిమా రంగంలోకి అడుగుపెట్టిన తర్వాత తన పేరును శోభన్ బాబుగా మార్చుకున్నారు.ఆయనకు తెలుగు ప్రజల్లో సోగ్గాడుగా అపారమైన ఇమేజ్ ఉంది. ఎవరైనా అందంగా తయారైతే, "ఏంట్రా శోభన్ బాబులా తయారయ్యావు" అని అనడం ఆ రోజుల్లో పరిపాటి. అంతటి అందగాడు, అద్భుతమైన నటుడు ఆయన. శోభన్ బాబు గారు తన కెరీర్ లో కేవలం హీరో పాత్రలనే పోషించారు. కొత్త తరం హీరోలు సినిమా రంగంలోకి అడుగుపెడుతున్న సమయంలో, ఆయన నెమ్మదిగా హీరోగా నటించడం మానేసి, సినిమా రంగానికి పూర్తిగా గుడ్ బై చెప్పారు. ఆ రోజు నుంచి మళ్లీ సినిమా రంగం వైపు తిరిగి చూడలేదు. ఆయన క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఏ సినిమాలోనూ నటించకపోవడానికి ఒక స్పష్టమైన కారణం ఉంది. ప్రజల గుండెల్లో తాను ఎప్పుడూ హీరోగానే ఉండాలని, తన హీరో ఇమేజ్‌ను ఏ మాత్రం తగ్గించుకోకూడదని ఆయన గట్టిగా నమ్మారు. ఈ సిద్ధాంతానికి కట్టుబడే అనేక ఆఫర్లను తిరస్కరించారు.మహేష్ బాబు, త్రిష జంటగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన అతడు చిత్రానికి నో చెప్పారట. ఈ సినిమా నిర్మాత మురళీమోహన్ గారు, శోభన్ బాబు గారితో ఎన్నో చిత్రాలలో కలిసి నటించారు. ఆ పరిచయం మీద ఆయన అతడు చిత్రంలో నాజర్ పోషించిన పాత్రను చేయమని శోభన్ బాబు గారిని కోరారట. అయితే, శోభన్ బాబు గారు ఆ ఆఫర్‌ను తిరస్కరించారట. అదే విధంగా, పవన్ కళ్యాణ్ నటించిన సుస్వాగతం చిత్రంలో రఘువరన్ పోషించిన పవన్ కళ్యాణ్ తండ్రి పాత్రకు భీమనేని శ్రీనివాసరావు శోభన్ బాబు గారిని సంప్రదించారట. ఈ ఆఫర్ ను కూడా ఆయన నో అని చెప్పి పంపించేశారట. చాలా మంది నిర్మాతలు బ్లాంక్ చెక్కులు ఇచ్చి మరీ ఆయనను క్యారెక్టర్ రోల్స్ చేయమని కోరారట. కానీ, శోభన్ బాబు గారు తన నిర్ణయం మార్చుకోలేదట.



# ఉదయాన్నే ఇలా చేస్తే ఆ రోగాలకు ఓం భీం బుష్ అంతే..

భారతీయ సంప్రదాయంలో తమలపాకు కి ఎనలేని ప్రాముఖ్యత ఉంది. పూజలు, నోములు, వ్రతాలు, కర్మకాండాలు, పెళ్లిళ్ల, శుభకార్యాలు, గృహప్రవేశాలు, శంకుస్థాపనలు వంటి ఏ కార్యక్రమమైనా తమలపాకు లేకుండా జరగదు. అలాగే, విందు భోజనాల అనంతరం కూడా తమలపాకును సేవించే ఆచారం మన భారతీయులలో తరతరాలుగా కొనసాగుతోంది. ఈ సంప్రదాయం వెనుక ఏమి శాస్త్రీయ వాస్తవాలున్నాయో అనేక పరిశోధనలు వెల్లడించాయి. 2010వ సంవత్సరంలో, నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, లక్నో వారు తమలపాకుపై జరిపిన 62 పరిశోధనా పత్రాలను విశ్లేషించి, దాని అనేక ప్రయోజనాలను క్రోడీకరించి అందించారు. తమలపాకు మాక్రోఫేజ్ కణాలలో ఫాగోసైటోసిస్ ప్రక్రియను అద్భుతంగా పెంచుతుందని వారు నిరూపించారు. ఫాగోసైటోసిస్ అంటే ఏమిటంటే, మన శరీరం లోపలికి ప్రవేశించిన వైరస్లు, బ్యాక్టీరియాలను మింగేసి నాశనం చేసే ఒక రక్షణ వ్యవస్థ. ఈ వైరస్లు, బ్యాక్టీరియాలను తినేసి భస్మం చేసే రక్షక కణాలనే మాక్రోఫేజ్ కణాలు అంటారు. రక్త పరీక్షలలో కనిపించే మోనోసైట్లు, సైనిక శిక్షణ అనంతరం మాక్రోఫేజ్‌లుగా రూపాంతరం చెందుతాయి. ఈ మాక్రోఫేజ్ కణాలు వైరస్లు, బ్యాక్టీరియాలను మింగేసి సమర్థవంతంగా తొలగిస్తాయి. ఈ ప్రక్రియను తమలపాకు బాగా యాక్టివేట్ చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి.

తమలపాకుల్లో ఎన్నో పోషకాలు..

తమలపాకులో విటమిన్ సి, ఎ, థయామిన్, నియాసిన్, రిబోఫ్లావిన్, కాల్షియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉన్న తమలపాకులతో.. ఎన్నో సమస్యలను దూరం చేసుకోవచ్చు.. తమలపాకు జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు.. నోటి ఆరోగ్యాన్ని పెంచడం, శ్వాసకోశ సమస్యలను (దగ్గు, జలుబు) తగ్గించడం, గాయాలను మాన్పడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అయితే.. తమలపాకులను నీటిలో మరిగించి ఆ నీరు తాగడం లేదా..నేరుగా కూడా తినవచ్చు.. ఉదయాన్నే తీసుకోవడం చాలా మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

తమలపాకులో రసాయన సమ్మేళనాలు

తమలపాకులో ఉండే రెండు ముఖ్యమైన రసాయన సమ్మేళనాలు ఈ రోగనిరోధక శక్తి పెంపుదలకు దోహదపడతాయి. అవి హైడ్రాక్సీ చావికాల్ సైటోకైన్ మిమెటిక్ ప్రొటీన్ ఈ సమ్మేళనాలు ఎముక మజ్జను ఉత్తేజపరుస్తాయి. దీని ఫలితంగా టి-లింఫోసైట్‌లు బి-లింఫోసైట్‌లు ఉత్పత్తి బాగా పెరుగుతుంది. తమలపాకు సేవించడం వల్ల తెల్ల రక్త కణాలైన లింఫోసైట్ల ఉత్పత్తి పెరగడం, మాక్రోఫేజ్ కణాల ఫాగోసైటోసిస్ సామర్థ్యం మెరుగుపడడం అనే రెండు ప్రక్రియలు ఒకేసారి జరుగుతాయి. ఈ రెండు రసాయన సమ్మేళనాలు ఈ మార్పులకు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు



నిరూపించారు.

ప్రతిరోజు మన శరీరంలోకి కోట్లాది సంఖ్యలో వైరస్లు, బ్యాక్టీరియాలు ప్రవేశిస్తాయి. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మన రోగనిరోధక వ్యవస్థ అత్యంత చురుకుగా ఉండాలి. ఈ వ్యవస్థను ఉత్తేజపరచడానికి, చనిపోయిన కణజాలం స్థానంలో కొత్త కణాలు పునరుత్పత్తి అవ్వడానికి తమలపాకు వంటివి అవసరం. అయితే, రోజువారీ కిళ్ళీలుగా తమలపాకును తీసుకోవడం మంచిది కాదు. కిళ్ళీలలో ఉండే రసాయనాల ప్రభావం వల్ల దంతాలు పాడైపోతాయి. కాబట్టి, వారానికి ఒకటి లేదా రెండుసార్లు ప్రత్యేక సందర్భాలలో దీనిని సేవించడం ఉత్తమం. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక వ్యవస్థను చురుకుగా ఉంచడానికి తాంబూలం తీసుకోవచ్చు. తమలపాకులను ఒకటి, రెండు లేదా మూడు ఆకులు తీసుకుని, వాటిని కూరగాయల జ్యూస్ చేసుకునేటప్పుడు గ్రైండర్‌లో వేసి గ్రైండ్ చేసుకుని సేవించడం ఒక సరైన మార్గం.

ఈ విధంగా తమలపాకును ఏదో ఒక రూపంలో వారానికి ఒకటి, రెండుసార్లు సేవించడం ద్వారా రక్షణ వ్యవస్థను ఉత్తేజపరచే అద్భుతమైన మెకానిజం శరీరంలో జరుగుతుంది. మన పూర్వీకులు, ఋషులు తమలపాకుకు ఇటువంటి విశిష్ట స్థానాన్ని కల్పించడం వెనుక ఎంతో శాస్త్రీయత ఉందని ఆధునిక శాస్త్రవేత్తలు నిరూపించారు. ఈ సైంటిఫిక్ వాస్తవాలను తెలుసుకోవడం ద్వారా ఈ రోజుల్లో వైరస్లు, బ్యాక్టీరియాలను నాశనం చేసే ఫాగోసైటోసిస్ ప్రక్రియ చురుకుగా జరగడానికి తమలపాకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుర్తించవచ్చు. అయితే.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# చేప కళ్లు తింటే మన కంటి చూపు షార్ప్ అవుతుందా..!



సాధారణంగా మనం చేపలు తెచ్చుకున్నప్పుడు ముక్కల మీద చూపించే శ్రద్ధ.. చేప తల లేదా కళ్ల మీద చూపించం. చాలామంది చేప కళ్లను తీసి పారేస్తుంటారు. కానీ ఆ చిన్న చేప కళ్లలో అద్భుతమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని మీకు తెలుసా? పోషకాహార నిపుణుల ప్రకారం.. చేప కళ్లు కేవలం రుచి కోసమే కాదు శరీరానికి అవసరమైన అత్యంత కీలకమైన సూపర్ ఫుడ్ అని తేలింది. చేప కళ్లలో విటమిన్-ఏ పుష్కలంగా ఉంటుంది. ఇది రేచీకటిని నివారించడమే కాకుండా దృష్టి లోపాలను సరిచేస్తుంది. చిన్నప్పటి నుంచే పిల్లలకు చేప కళ్లు తినిపిస్తే, వారి కంటి చూపు మెరుగుపడటంతో పాటు భవిష్యత్తులో కంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

మెదడు చురుగ్గా.. జ్ఞాపకశక్తి మెండుగా

మెదడు పనితీరుకు అవసరమైన ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చేప కళ్లలో అధికంగా ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తిని పెంచడమే కాకుండా వయసుతో పాటు వచ్చే మతిమరుపు వంటి సమస్యలను దూరం చేస్తాయి. ముఖ్యంగా నరాల సంబంధిత సమస్యలు, ఆటిజంతో బాధపడే పిల్లలకు ఇది ఒక సహజమైన ఔషధంలా పనిచేస్తుంది.

షుగర్, బీపీలకు చెక్

శరీరంలో ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో చేప కళ్లలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉ ంచుతుంది. అలాగే ఇవి శరీరంలోని అనవసరపు కొవ్వును కరిగించి, బరువు తగ్గాలనుకునే వారికి సహాయపడతాయి. అలాగే ఇవి రక్త ప్రసరణను మెరుగుపరిచి అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యానికి కూడా ఇవి ఎంతో మేలు చేస్తాయి.

ఎముకల బలం.. నిద్రలేమికి దూరం

వీటిలో ఉండే విటమిన్, కాల్షియం ఎముకలను దృఢంగా ఉంచుతాయి. అంతేకాకుండా నిద్రలేమితో బాధపడేవారికి చేప కళ్లు ఒక వరమనే చెప్పాలి. ఇందులోని విటమిన్ మెలటోనిన్ అనే హార్మోన్‌ను ప్రేరేపించి, రాత్రిపూట హాయిగా నిద్ర పట్టేలా చేస్తుంది.

క్యాన్సర్ నిరోధకంగా..

చేప కళ్లలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కణాల అసాధారణ పెరుగుదలను అరికడతాయి. తద్వారా కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గించవచ్చని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

రుచి పరంగా కొంతమందికి చేప కళ్లు నచ్చకపోవచ్చు. కానీ పోషకాల పరంగా ఇది ఒక ఖరీదైన సంపద. కంటి చూపు, మెదడు శక్తి, ఎముకల బలం కోసం మీ తదుపరి సారి చేపలు తెచ్చుకున్నప్పుడు వాటి కళ్లను పారేయకుండా మీ ఆహారంలో భాగం చేసుకోండి.

# ఐపీఎల్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ 15వ పుట్టినరోజు..

క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న బుడతడు, వైభవ్ సూర్యవంశీ మరో మైలురాయిని చేరుకోబోతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి సరిగ్గా ఒక్క రోజు ముందు, అంటే మార్చి 27న వైభవ్ తన 15వ పుట్టినరోజును జరుపుకోబోతున్నాడు. గతేడాది 14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచిన ఈ బీహార్ కుర్రాడు, ఇప్పుడు 15వ ఏట అడుగుపెడుతూ మరింత జోరు చూపించడానికి సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభ వేడుకలకు ముందే వైభవ్ బర్త్‌డే హంగామా మొదలుకాబోతోంది.ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తన మొదటి మ్యాచ్‌ను మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆడనుంది. ఈ పోరు గౌహతిలోని బర్సాపరా స్టేడియంలో జరగనుంది. రాజస్థాన్ రాయల్స్‌కు ఇది రెండో హోమ్ గ్రౌండ్ కావడంతో జట్టు సభ్యులందరూ ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు. వైభవ్ సూర్యవంశీ కూడా టీమ్‌తోనే ఉన్నాడు. దీంతో తన 15వ పుట్టినరోజు వేడుకలు తన జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ సొంత ఊరైన గౌహతిలోనే జరగనున్నాయి. వరుసగా రెండో ఏడాది వైభవ్ తన పుట్టినరోజును ఐపీఎల్ ఫ్రాంచైజీతో జరుపుకోవడం విశేషం. గతేడాది 14వ పుట్టినరోజును జరుపుకున్న తర్వాతే అతను ఐపీఎల్ బరిలోకి దిగాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో ప్రపంచాన్ని మెప్పించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున 7 మ్యాచ్‌లు ఆడిన వైభవ్, ఏకంగా 252 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 200 కంటే ఎక్కువగా ఉండటం విశేషం. కేవలం 14 ఏళ్ల వయసులో 35 బంతుల్లోనే సెంచరీ బాది, మురళీ విజయ్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు. అప్పట్లో వైభవ్ బ్యాటింగ్ చూసిన దిగ్గజ క్రికెటర్లు సైతం షాక్ అయ్యారు. 14 ఏళ్లకే అంత పవర్ హిట్టింగ్ చేయడం మామూలు విషయం కాదని ప్రశంసలు కురిపించారు.15వ పుట్టినరోజు సందర్భంగా వైభవ్ తన లక్ష్యాలను వెల్లడించాడు. ఈసారి రాజస్థాన్ రాయల్స్‌కు ఐపీఎల్ టైటిల్ అందించడమే తన ప్రధాన ఉద్దేశమని చెప్పాడు. అంతేకాదు, ఐపీఎల్ చరిత్రలో క్రిస్ గైల్ నెలకొల్పిన 175 పరుగుల రికార్డును బద్దలు కొట్టాలనే బలమైన కోరికను కూడా వైభవ్ తన మనసులో ఉంచుకున్నాడు.




తన బ్యాటింగ్ శైలిని మరింత మెరుగుపరుచుకుంటూ, ఈ సీజన్‌లో మరిన్ని రికార్డులను నెలకొల్పడానికి కఠినంగా శ్రమిస్తున్నాడు. మార్చి 30న జరిగే తొలి మ్యాచ్‌లోనే ధోనీ సేనపై అదిరిపోయే ప్రదర్శన చేయాలని వైభవ్ ఉవ్విళ్లూరుతున్నాడు.

రాజస్థాన్ రాయల్స్ జట్టులో ప్రస్తుతం వైభవ్ అంటే అందరికీ ఎంతో ఇష్టం. టీమ్ మెంటార్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో వైభవ్ తన ఆటను మెరుగుపరుచుకుంటున్నాడు. రియాన్ పరాగ్ వంటి యువ కెప్టెన్ తోడుండటంతో వైభవ్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తున్నాడు. బర్త్‌డే వేడుకల అనంతరం వైభవ్ తిరిగి నెట్స్ లో ప్రాక్టీస్ మొదలుపెట్టనున్నాడు. ఒకవైపు ఐపీఎల్ ప్రారంభం, మరోవైపు చిన్నోడి బర్త్‌డే కావడంతో రాజస్థాన్ క్యాంప్‌లో పండగ వాతావరణం నెలకొంది. ఈసారి వైభవ్ తన బ్యాట్‌తో ఏ రకమైన మ్యాజిక్ చేస్తాడో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In